www.vishalabharati.com
epaper:vishalabharati.com

1 ANNIVERSARY

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:08, శనివారం, 28.10. 2023



## కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంపై మావోల లేఖ

- కేసీఆర్‌పై సంచలన కామెంట్స్

..మిగతా 2 లో



# కాంగ్రెస్ సెకండ్ లిస్ట్ రిలీజ్

## 45 నియోజకవర్గాలకు అభ్యర్థుల ఎంపిక

- నలుగురు పారాచూట్ లీడర్లకు టికెట్లు
- బీసీలకు మళ్లీ మొండి చేయి
- 19 స్థానాలు పెండింగ్..మూడు రోజుల్లో థర్డ్‌లిస్ట్
- కామ్రేడ్లు, టీజేఎస్‌కు థర్డ్‌లిస్టులోనే సర్దుబాటు?

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల సెకండ్ లిస్ట్ విడుదలైంది. ఫస్ట్ లిస్ట్‌ను రిలీజ్ చేసిన పన్నెండు రోజుల కసరత్తు అనంతరం కాంగ్రెస్ పార్టీ సెకండ్ లిస్ట్‌ను శుక్రవారం సాయంత్రం రిలీజ్‌చేసింది. మొదటి లిస్టులో 55 మందితో రిలీజ్‌చేసిన కాంగ్రెస్ పార్టీ.. సెకండ్ లిస్టులో 45 మంది అభ్యర్థులను ఖరారు చేసింది. దీంతో ఇప్పటి వరకు ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య వందకు చేరింది. ఇంకా 19 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈ 19 స్థానాల అభ్యర్థుల పేర్లు థర్డ్ లిస్టులో ప్రకటించనున్నారు. పొత్తుల్లో భాగంగా సీపీఐ, సీపీఎం, టీజేఎస్ పార్టీలకు కూడా మూడో జాబితాలోనే సీట్లు ఫైనల్ కానున్నాయి. వచ్చే నెల 3న ఎలక్షన్ నోటిఫికేషన్ రిలీజ్ కానుండడంతో రెండు మూడు రోజుల్లోనే పెండింగ్‌లో ఉన్న సీట్లను కూడా ఖరారు చేయనున్నారు. నలుగురు పారాచూట్ లీడర్లకు కాంగ్రెస్ టికెట్లు కేటాయించింది. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి కి రెండో జాబితాలో అవకాశం కల్పించారు. పోటా పోటీ ఉన్న ఎల్బీనగర్‌ను మధుయాష్కీకి కేటాయించగా, పాలకుర్తి మామిండ్ల ఝాన్సీరెడ్డి కోడలు యశస్వినిరెడ్డికి కేటాయించారు. అయితే బీసీలకు సెకండ్ లిస్ట్‌లో ప్రాధాన్యమిస్తామన్న కాంగ్రెస్.. మళ్లీ రెడ్డిలకే ప్రాధాన్యమిస్తూ బీసీలకు మొండిచేయి చూపింది.

### సెకండ్ లిస్ట్ అభ్యర్థులు వీరే..

1. సిర్పూర్- : రావి శ్రీనివాస్
2. ఆసిఫాబాద్ (ఎస్టీ)-: అజ్మీరా శ్యామ్
3. ఖానాపూర్ (ఎస్టీ)- : ఎడమ భొజ్జు
4. ఆదిలాబాద్- : కంది శ్రీనివాసరెడ్డి
5. బోథ్- : వెన్నెల అశోక్
6. ముధోల్- : భోస్లే నారాయణ రావ్ పాటిల్
7. ఎల్లారెడ్డి- : కె. మదన్‌మోహన్‌రావు
8. నిజామాబాద్ రూరల్- : రేకులపల్లి భూపతిరెడ్డి
9. కోరట్ల- : జువ్వాది నరసింగరావు
10. చొప్పదండి- : మేడిపల్లి సత్యం
11. హుజూరాబాద్: - వడితల ప్రణవ్
12. హుస్నాబాద్- : పొన్నం ప్రభాకర్
13. సిద్ధిపేట- : పూజల హరికృష్ణ
14. నరసాపూర్- : ఆవుల రాజిరెడ్డి
15. దుబ్బాక :- చెరుకు శ్రీనివాస్‌రెడ్డి
16. కూకట్‌పల్లి- : బండి రమేష్
17. ఇబ్రహీంపట్నం -: మల్‌రెడ్డి రంగారెడ్డి
18. ఎల్.బి.నగర్- : మధుయాష్కీగౌడ్
19. మహేశ్వరం : - కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
20. రాజేందర్ నగర్-: కస్తూరి నరేందర్
21. శేరిలింగంపల్లి- : వీ. జగదీశ్వర్‌గౌడ్
22. తాండూరు- : బి.మనోహర్‌రెడ్డి
23. అంబర్‌పేట్- : రోహిన్ రెడ్డి
24. ఖైరతాబాద్- : పి. విజయారెడ్డి
25. జూబ్లీహిల్స్- : మహ్మద్ అజారుద్దీన్
26. సికింద్రాబాద్ కంటోన్మెంట్-: జీ.వీ. వెన్నెల (గద్దర్ కుమార్తె)
27. నారాయణ్‌పేట్-: పర్ణిక చిట్టెంరెడ్డి
28. మహబూబ్‌నగర్- : ఎన్నం శ్రీనివాసరెడ్డి
29. జడ్చర్ల- : జే. అనిరుధ్‌రెడ్డి
30. దేవరకద్ర- గ: వినోళ్ల మధుసూదన్‌రెడ్డి
31. మక్తల్- : వాకిటి శ్రీహరి
32. వనపర్తి- : జి. చిన్నారెడ్డి
33. దేవరకొండ- : నేనావత్ బాలూ నాయక్
34. మునుగోడు- : కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
35. భువనగిరి -: కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
36. జనగాం : - కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి
37. పాలకుర్తి- :యశశ్వినీ రెడ్డి మామిండ్ల
38. మహబూబాబాద్- : డాక్టర్ మురళీనాయక్
39. పరకాల : - రేవూరి ప్రకాశ్‌రెడ్డి
40. వరంగల్ వెస్ట్: - నాయని రాజేందర్‌రెడ్డి
41. వరంగల్ ఈస్ట్: - కొండా సురేఖ
42. వర్ధన్నపేట- : కే.ఆర్. నాగరాజు
43. పినపాక- : పాయం వెంకటేశ్వర్లు
44. ఖమ్మం- : తుమ్మల నాగేశ్వరరావు
45. పాలేరు- : పొంగులేటి శ్రీనివాసరెడ్డి





# కాంగ్రెస్ లీడర్లు రైతు బంధు వద్దంటున్రు..

- రైతులు ఆలోచన చేయకుంటే ఆగమైతరు
- రేవంత్, ఉత్తమ్‌లకు కేసీఆర్ స్ట్రాంగ్ కౌంటర్
- పూటకో పార్టీ మారే వారిని ఖమ్మం ప్రజలు నమ్మొద్దు
- తుమ్మల, పొంగులేటిపై సంచలన వ్యాఖ్యలు
- మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో అధికార బీఆర్ఎస్ దూసుకుపోతోంది. మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్.. ప్రతిపక్ష పార్టీలకు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. "24 ఏళ్ల క్రితం పిడికెడు మందితో ఉద్యమాన్ని ప్రారంభించాం. తెలంగాణ వచ్చింది కాబట్టే మహబూబాబాద్ జిల్లా అయ్యింది. మన బాధలు ఎవరూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఎన్నిసార్లు మోసం చేసినా పట్టుబట్టి తెలంగాణ సాధించాం. మహబూబాబాద్ తండాల్లో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి కళకళలాడుతున్నాయి. గిరిజన ప్రాంతంలోనూ మెడికల్ కాలేజీని ప్రారంభించుకున్నాం. ఎన్నికల కోసం అబద్ధాలు

..మిగతా 2 లో



## 'దగా దయాకర్‌రావు'ను ఓడించి తీరుతా

- కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి
- 'మిషన్‌భగీరథ' లో కోట్ల రూపాయల అక్రమార్జన
- దౌర్జన్యం దయాకర్‌కావాలా? బాగు కోరే కాంగ్రెస్‌కావాలా?
- ఆలోచించి పాలకుర్తి ప్రజలు తీర్పివ్వాలని పిలుపు

..మిగతా 2 లో



## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తాం

- తెలంగాణలో టీడీపీ బలపడింది..
- జాతీయ నాయకులకు వివరించిన టీటీడీపీ నాయకులు
- మంగళగిరిలో యనమల, అచ్చెన్నాయుడుతో భేటీ

..మిగతా 2 లో



## హస్తంలోకి భారీ వలసలు

- ఖర్గే సమక్షంలో చేరిన మోత్కుపల్లి, ఆకుల లలిత, నేతి విద్యాసాగర్, కపిలవాయి దిలీప్ కుమార్, నీలం మధు
- ఒకేరోజు ఐదు కీలక నేతల జాయినింగ్స్
- కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన రాజగోపాల్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి
- హస్తం పార్టీలో జోష్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద సంఖ్యలో నేతల వలసలు పెరుగుతున్నాయి. దీంతో ఆ పార్టీలో ఉత్సాహం నెలకొంది. ఇటీవల భాజపా, భారాసకు చెందిన పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరగా.. తాజాగా మరికొందరు సీనియర్ రాజకీయ నేతలు హస్తం గూటికి చేరారు. శుక్రవారం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్సీ ఆకుల లలిత, మాజీ ఎమ్మెల్సీలు నేతి విద్యాసాగర్, కపిలవాయి దిలీప్ కుమార్‌తో పాటు పటాన్‌చెరుకు చెందిన భారాస నేత నీలం మధు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఖర్గే కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. మరోవైపు, మనుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టి.సంతోష్‌కుమార్ గురువారం రాత్రి మాణిక్ రావ్ ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే.

ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ వీరి చేరిక తమ పార్టీకి ఎంతో బలాన్నిస్తుందని, తెలంగాణ ప్రజలు భారాస అవినీతి పాలనను తిరస్కరిస్తున్నారంటూ కాంగ్రెస్ 'ఎక్స్'లో పేర్కొంది.



# బీజేపీ గెలిస్తే బీసీ సీఎం

- బీజేపీ అగ్రనేత, హోంశాఖ మంత్రి అమిత్‌షా
- బీసీల రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యం
- ఓటు బ్యాంకుగానే బీసీలను వాడుకుంటున్రు..
- దళితుడిని సీఎం చేస్తానని.. మాట తప్పిన కేసీఆర్
- బీసీలను విడదీస్తూ.. హిందూ ఓట్లు చీలుస్తున్న కాంగ్రెస్
- ఫస్ట్ లిస్ట్‌లో 52 శాతం సీట్లు బీసీలకు ఇచ్చిన బీజేపీ

**సూర్యాపేట, విశాల భారతి:**

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే.. వెనుకబడిన వర్గాలకు (బీసీ) చెందిన వ్యక్తే సీఎం అవుతారని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇంత కాలం రాజ్యాధికారానికి దూరంగా ఉన్న బీసీల సంక్షేమం కోసమే బీజేపీ ఈ నిర్ణయం తీసుకుందని ఆయన ప్రకటించారు. శుక్రవారం సూర్యాపేటలో జరిగిన బీజేపీ బహిరంగ సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ .. అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన కేసీఆర్.. ఆ తర్వాత తానే ముఖ్యమంత్రి సీట్లో కూర్చుని దళితులు, గిరిజనులు, బీసీలను నిట్టనిలువునా మోసం చేశారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకోవాలని అమిత్‌షా గుర్తు చేశారు. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే బీజేపీ.. అధికారంలోకి రాగానే బీసీని ముఖ్యమంత్రిని చేయడం ఖాయం అని అమిత్‌షా స్పష్టం చేశారు. అటు కాంగ్రెస్ పార్టీ కూడా దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనూ దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకోసం ఇచ్చిన హామీలను పూర్తి చేయలేదని అమిత్‌షా అన్నారు. తాజాగా.. చేసిన ఓ ప్రకటనలోనూ.. తాము అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని ఉత్తుత్తి హామీని ఇచ్చిందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఈ హామీని ఇవ్వడానికి కారణం.. హిందూ ఓటర్లను కులాల లెక్కన విడదీసి.. మరోసారి బీసీల ఓటు బ్యాంకును వాడుకునే కుట్రలో భాగమేనన్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత మళ్లీ వెనుకబడిన వర్గాలను గాలికి వదిలేయడమే వారి అలవాటు అని అమిత్‌షా అన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులూ.. భారత సమాజాన్ని

..మిగతా 2 లో





# కాంగ్రెస్ లీడర్లు రైతు బంధు వద్దంటున్రు..

**మొదటిపేజీ తరువాయి**

చెప్పడం లేదు. మొన్న మ్యానిఫెస్టో ప్రకటించాం. అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి. మరింత ప్రగతి సాధించడానికి మీ దీవెన ఉండాలి. వెనుకబడిన గిరిజన ప్రాంతాన్ని మహబూబాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేసి రూపు రేఖలు మార్చాం. కాంగ్రెస్ నాయకులు రేవంత్, ఉత్తమ్ రెడ్డిలు రైతు బంధు వద్దంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటలే కరెంట్ ఇవ్వాలంటున్నాడు. రైతులు ఆలోచించి మేలు చేసే ప్రభుత్వానికి ఓటు వేయాలి. కాంగ్రెస్ నాయకుల మాటలు వింటే గోస పడుతాం. కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలకు మోస పోవొద్దు.రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి శంకర్ నాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని కోరారు. రైతుబంధు వృథా అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అంటున్నారు. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని కొందరు అంటున్నారు. వారిని ముందుగా బంగాళాఖాతంలో వేయాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందంజలో ఉంది. కర్ణాటకలో కరెంట్ కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. ఒకప్పుడు ఎరువుల కోసం యుద్ధాలు జరిగేవి. పోలీసు స్టేషన్‌లో ఎరువులను అందించిన దాఖలు చూశాం. నేడు ఎరువులు కొరత లేదు అని అన్నారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24గంటల కరెంట్ లేదు. రైతుబంధు, రైతుబీమా నేరుగా ఖాతాల్లో జమ అవుతున్నాయి. రైతుబంధు, పెన్షన్లను పెంచుకుంటూ ముందుకు వెళ్తాం'' అని తెలిపారు.

**ఎన్నికల్లో పార్టీలు కాదు.. ప్రజలు గెలవాలె..**

ఎన్నికల్లో రాజకీయ పార్టీలు కాదు.. ప్రజలు గెలవాలని అన్నారు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లా పాలేరులో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కేసీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పూటకో పార్టీ మారే వారిని నమ్మొద్దన్నారు. తుమ్మల ఓడిపోయి మూలకు కూర్చుంటే.. పిలిచి మంత్రిని చేశాను అని కేసీఆర్ తెలిపారు. ఎమ్మెల్యే చేసి ఐదేళ్లు ఖమ్మం జిల్లా మీద ఏకఛత్రాధిపత్యం ఇస్తే.. ఒక్క సీటు రాకుండా చేశారని తుమ్మలపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. మిత్రుడు తుమ్మల నాగేశ్వర్ రావుకు తాను అన్యాయం చేశానని ఆయన ప్రచారం చేస్తుండు. ఆయన ఖమ్మంలో పువ్వాడ అజయ్‌పై ఓడిపోయాడు. ఓడిపోవడంతో ఇంట్లకు పోయి మూలన కూర్చున్నాడు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత స్నేహితం ఉందని, సీనియర్ నాయకులని చెప్పి ఆయనను తీసుకొచ్చి ఏ పదవి లేకున్నా మంత్రి పదవి ఇచ్చి, ఎమ్మెల్సీని చేశాను అని కేసీఆర్ చెప్పారు.

**కేసీఆర్‌వ్యాఖ్యలపై 'తుమ్మల' ఫైర్**

పాలేరులో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ తనపై అసంబద్ధ వ్యాఖ్యలు చేశారని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఓడిపోయి ఇంటి దగ్గర వున్నోడిని తీసుకువచ్చి మంత్రి పదవి ఇస్తే ఖమ్మం జిల్లాలో నేను పార్టీ కోసం చేసింది సున్నా అని, పాలేరులో వెంకటరెడ్డి చనిపోతే వచ్చిన ఉపఎన్నికల్లో నేను బతిమాలితే టికెట్ ఇచ్చి మేమంతా దగ్గర వుండి 40వేల ఓట్ల మెజారిటీతో గెలిపించామని సీఎం పచ్చి అబద్ధాలు మాట్లాడారని పేర్కొన్నారు. నిజానికి ఆరోజు పాలేరులో పోటీ చేయడానికి ఎవరు ముందుకు రాకపోతే పార్టీ శ్రేయస్సు కోరి నేను పోటీ చేశానన్న సంగతి మర్చిపోయి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు.

# బీజేపీ గెలిస్తే బీసీ సీఎం

**మొదటిపేజీ తరువాయి**

విడదీసి చూస్తూ.. కలహాలు పెడుతూ సమాజంలో వైషమ్యాలను రెచ్చగొట్టేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందని విమర్శించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో బీజేపీ.. కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటినుంచి బీసీల సంక్షేమానికి వివిధ పథకాలను తీసుకురావడంతోపాటుగా వాటిని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆయా వర్గాల రాజకీయ, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బీసీల సంపూర్ణ సాధికారతకోసం పనిచేస్తోందన్నారు. సమాజాన్ని ఏకీకృతం చేయడం బీజేపీ సిద్ధాంతమైతే.. 'డివైడ్ అండ్ రూల్' చేసి రాజకీయ లబ్ధి పొందడం కాంగ్రెస్ క్రూరమైన ఆలోచన అని అమిత్‌షా ఫైర్‌అయ్యారు.

జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సరైన ప్రాధాన్యతను కల్పించాలనేది బీజేపీ లక్ష్యమన్నారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో మంత్రుల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఒక మచ్చుతునకగా అమిత్‌షా వర్ణించారు. 27 బీసీ మంత్రులు, 12 మంది ఎస్సీలు మోదీ కేబినెట్‌లో ఉన్నారని గుర్తు చేశారు. దేశ చరిత్రలో మునుపెన్నడూ.. ఇంతపెద్దస్థాయిలో బీసీలకు, దళితులకు కేంద్ర మంత్రిత్వ శాఖలో స్థానం లభించలేదన్నారు. బీజేపీ రిలీజ్‌చేసిన తొలి జాబితాలోనూ.. 38 జనరల్ కేటగిరీ స్థానాల్లో 20 మంది బీసీలను బరిలోకి దించిందని అమిత్‌షా చెప్పారు. అంటే తొలిజాబితాలోని 52 సీట్లలో.. 52శాతం బీసీలకే కేటాయించింది. మిగిలిన వాటిలో 14 సీట్లను (నియోజకవర్గాల పునర్విభజన నిబంధనల ఆధారంగా) దళితులకు, గిరిజనులకు కేటాయించింది. ప్రకటనలు చేయడం మాత్రమే కాదు, వాటిని అమల్లో చేసిచూపించే ఏకైక పార్టీ బీజేపీయే అన్నారు. రాజకీయ, ఆర్థిక పురోగతి, సాధికారత, రాజ్యాధికారం వంటి అంశాల్లో బీసీలకు, ఇతర వెనుకబడిన వర్గాలకు సరైన గౌరవం దక్కేది.. బీజేపీ పాలనలోనే అనే అభిప్రాయం బీసీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.



# అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తాం

**విశాల భారతి, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పోటీ చేసే విషయంలో సందిగ్ధత నెలకొన్న నేపథ్యంలో శుక్రవారం పలువురు తెలంగాణ టీడీపీ నేతలు జాతీయ నాయకత్వాన్ని కలిశారు. ఈ మేరకు పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నాయకుల బృందం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీ అశోక్ బాబును కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బరిలో నిలబడటానికి గతంలో కంటే సానుకూల పరిస్థితులు ఉన్నాయని పార్టీ అగ్ర నేతలకు వివరించారు. పార్టీ కేడర్ ను కాపాడుకునేందుకు ఎన్నికల్లో పోటీ చేయడం అనివార్యంగా మారిందని, పోటీలో ఉండకపోతే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని సూచించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పోటీలో ఉండటం లేదని మీడియాలో కథనాలు వస్తున్నాయని, దీంతో పార్టీ శ్రేణుల్లో ఇప్పటికే అయోమయం నెలకొందని తెలంగాణ టీడీపీ నాయకులు యనమలకు, అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వారు సానుకూలంగా స్పందిస్తూ.. తెలంగాణ ఎన్నికల్లో పోటీకి సంబంధించిన అంశాలను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చారు. అన్ని స్థానాల్లో కాకుండా పార్టీకి బలం ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తే బాగుంటుందని వారు సూచించడం జరిగింది. యనమల రామకృష్ణుడు, అచ్చెన్నాయుడును కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొలంపల్లి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి సతీష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు మేకల భిక్షపతి ముదిరాజ్, ప్రకాష్, రవీంద్రా చారి, నల్లగొండ పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, ఉన్నారు.

# 'దగా దయాకర్‌రావు'ను ఓడించి తీరుతా

- కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి
- 'మిషన్‌భగీరథ' లో కోట్ల రూపాయల అక్రమార్జన
- దౌర్జన్యం దయాకర్‌కావాలా? బాగు కోరే కాంగ్రెస్‌కావాలా?
- ఆలోచించి పాలకుర్తి ప్రజలు తీర్పివ్వాలని పిలుపు

**పాలకుర్తి, విశాల భారతి:**





తొమ్మిదేండ్ల బీఆర్ఎస్‌పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద లక్షల కోట్ల అవినీతి పాల్పడ్డారని కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం రెగులా గ్రామం, రెగులా తండాలో 'గడప గడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు ఝాన్సమ్మ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఝాన్సీరెడ్డికి బతుకమ్మలతో, బోనాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సభలో ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్‌కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఖజానా నింపుకుంటే, పాలకుర్తిలో దగా దయాకర్ రావు మిషన్ భగీరథ పేరుతో నాణ్యతలేని పనులు చేసి వేల కోట్ల రూపాయలు వెనకేసుకున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో కేడీ కేసీఆర్‌ను, పాలకుర్తిలో ఈ దొంగని తరిమికొట్టేందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దళిత బంధు, రైతుబంధు, గృహలక్ష్మి, బీసీ బంధు అని ఓట్ల కోసం మోసం చేయడం తప్ప ఎర్రబెల్లి చేసింది ఏమీ లేదని ఝాన్సీరెడ్డి ఫైర్ అయ్యారు. ఎర్రబెల్లి ఓటమి దగ్గరలో ఉన్నారని, దగా దయాకర్‌రావును ఇంటికి పంపేందుకు పాలకుర్తి ప్రజలంతా ఓటు వేసే ముందు ఆలోచించి వేయాలన్నారు. దౌర్జన్యం చేసే రాజ్యం కావాలా? మన బాగు చూసే ప్రభుత్వం కావాలా ప్రజలే ఆలోచించుకోవాలని ఝాన్సీరెడ్డి కోరారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి సైనికుల వలే పనిచేయాలని పిలుపునిచ్చారు.

# పాలకుర్తి కాంగ్రెస్‌అభ్యర్థిగా హనుమాండ్ల యశస్విని రెడ్డి

- పాలకుర్తి కాంగ్రెస్‌అభ్యర్థిగా హనుమాండ్ల యశస్విని రెడ్డి

**పాలకుర్తి , విశాల భారతి:**

భారత పౌరసత్వం రాకపోవడంతో పాలకుర్తి నుంచి బరిలో దిగాలని భావించిన ఝాన్సీరెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. అయితే మొదట్నుంచి పాలకుర్తిలో పార్టీకి వేవ్ తీసుకురావడంలో ఆమె సక్సెస్‌అయ్యింది.. దీంతో ఆమె కోరిక మేరకు ఝాన్సీరెడ్డికి బదులుగా ఆమె సొంత కోడలు మామిడాల యశస్విని రెడ్డికి కాంగ్రెస్‌హైకమాండ్‌టికెట్‌కేటాయించింది. అయితే దీనిపై స్పందించిన ఝాన్సీరెడ్డి తన కోరిక మేరకు కాంగ్రెస్‌హైకమాండ్ తన కోడలిని అభ్యర్థిగా ఎంపిక చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. పౌరసత్వ సమస్య తెరమీదకు తెస్తారని ఊహించే తాను ముందు నుంచీ వ్యూహాత్మకంగానే అడుగులు వేసినట్లు ఆమె తెలిపారు. మూడేళ్ల కింద ఝాన్సీరెడ్డి కుమారుడితో వివాహమైన యశస్వినిరెడ్డి హైదరాబాద్ వాసిని. భారత పౌరసత్వం కలిగిన యశస్విని త్వరలోనే ప్రచారంలో చేరుతారన్నారు. ఏది ఏమైనా పాలకుర్తి ప్రజలను దగా చేస్తున్న దయాకర్ ఓటమే లక్ష్యంగా తాను పనిచేస్తానని ఆమె ప్రకటించారు.

**ఝాన్సమ్మ వెంటే నడుస్తాం..**

ఎర్రబెల్లి దొర మేడిపండు అభివృద్ధిపై అసంతృప్తిగా ఉన్న పాలకుర్తి నియోజక వర్గ ప్రజలకు పార్టీలకతీతంగా ఝాన్సీరెడ్డి వెంట నడుస్తామని ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఝాన్సీరెడ్డి నియోజకవర్గమంతా ఇప్పటికే కలియతిరిగారు. ముఖ్యంగా మహిళలు పార్టీలకతీతంగా ఝాన్సీరెడ్డి వెంటే నడుస్తామని, యశస్విని రెడ్డిని గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

**యశస్విని రెడ్డి నేపథ్యం..**

యశస్విని మామిడాల హైదరాబాద్‌కు చెందిన మామిడాల తిరుపతిరెడ్డి, మాధవిల కుమార్తె. ఆమె హైదరాబాద్‌లో బీటెక్‌పూర్తి చేసిన అనంతరం డాక్టర్ హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి , ఝాన్సీరెడ్డిల కుమారుడు రాజారామ్‌మోహన్‌రెడ్డిని వివాహం చేసుకున్నారు. అనంతరం 2018లో యూఎస్‌లోని కాలిఫోర్నియాలో సెటిల్‌అయ్యారు. ప్రస్తుతం యశస్విని తన ఫ్యామిలీ కి చెందిన రియల్‌ఎస్టేట్‌బిజినెస్‌'రాజ్ ప్రాపర్టీస్'లో జాబ్‌చేస్తున్నారు. యశస్విని తన చిన్నతనం నుంచి తన పనితో, ఇతరులకు సాయం చేయడం లాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటారు. యశస్విని అత్తగారైన ఝాన్సీరెడ్డి స్థాపించిన ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (WETA) కార్యకలాపాల్లోనూ ఆమె చురుకుగా పాల్గొంటోంది. ఆర్థికంగా వెనుకబడిన ఫ్యామిలీలకు, స్కిల్‌డెవలప్‌మెంట్‌కార్యక్రమాలకు యశస్వినీరెడ్డి చేయూత నిస్తున్నారు.






# 'బీసీ సమాజ్' ఫస్ట్ సక్సెస్ గద్వాల నుంచే షురూ

- బీసీల కోసం గద్వాల స్థానాన్ని వదులుకున్న డీకే అరుణకు కృతజ్ఞతలు
- బీసీ సమాజ్ పాలమూరు ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్

**విశాల భారతి, హైదరాబాద్:**

జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాల్సిన వాటా కావాలని .. ఏ నియోజక వర్గంలో ఎక్కువ జనాభా ఉంటే ఆ సామాజిక వర్గం చట్టసభల్లోకి వెళ్లే దిశగా అడుగులు వేయాలనే బీసీ సమాజ్ ప్రధాన డిమాండ్ లో ఫస్ట్‌సక్సెస్‌బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని గద్వాల నుంచే జరగడం హర్షణీయమని జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు. శుక్రవారం బీసీ సమాజ్ మహబూబ్ నగర్ జిల్లా ఆఫీస్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే స్థానాన్ని వదులుకొని పెద్ద మనసుతో బీసీలకు ఇవ్వడానికి సిద్ధ పడ్డ మాజీ మంత్రి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కు బీసీ సమాజ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సీటునే వదులు కోవడంతో పాటు బోయ వాల్మీకీలకు మద్దతు ఇవ్వడం, వారి సామాజిక వర్గం నుంచే ఒకరిని చట్ట సభలోకి పంపేందుకు కృషి చేస్తా అని చెప్పిన డీకే అరుణ కు బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గద్వాల నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణలోని ఏ సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయో ఆ నియోజకర్గంలో అక్కడ వారికే ఎమ్మెల్యే సీట్లను ఇచ్చి వారి గెలుపునకు సహకరించి బీసీల అభ్యున్నతికి పాటుపడాలని బీసీ సమాజ్ డిమాండ్ చేస్తుందన్నారు. అన్ని జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు ఆలోచించి ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లాలో జనాబా దామాషా ప్రకారం బీసీలు అత్యధిక ఉన్న చోటా ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలని అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీసీ సమాజ్ కో కన్వీనర్ సత్యం, పాలమూరు జిల్లా కో కన్వీనర్లు రాజేందర్ గౌడ్, ఆర్.సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంపై మావోల లేఖ

- కేసీఆర్‌పై సంచలన కామెంట్స్

**వరంగల్,విశాలభారతి:** కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంపై మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ప్రాజెక్ట్ కుంగిపోడానికి పూర్తి బాధ్యత సీఎం కేసీఆర్ వహించాలన్నారు. మావోయిస్టు జేఎమ్‌డబ్ల్యూపీ డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ పేరుతో లేఖ విడుదలైంది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ అంతరాష్ట్ర వంతెన పిల్లర్లు 30 మీటర్లు కుంగి పోవడానికి కారణం నాణ్యత లోపమే అని అన్నారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి మేడిగడ్డ బ్యారేజీని నిర్మించి కేవలం మూడు సంవత్సరాలే అయిందని.. దీన్ని 2016 మే 2వ న నిర్మాణం చేపట్టి 2019 జూన్ 21న ప్రారంభించారని తెలిపారు. ఈ బ్యారేజీ త్వరలోనే కూలి పోవడానికి కారణం కేసీఆర్ కుటుంబమే అని లేఖలో తెలిపారు. పెద్ద మొత్తంలో కమీషన్లు తీసుకుని నాసిరకంగా నిర్మించారని విమర్శించారు. అది నిర్మిస్తున్న సమయంలోనే పగుళ్లు ఏర్పడ్డాయి... కానీ ఈ విషయం బయటి ప్రపంచానికి తెలియనివ్వలేదన్నారు. ప్రజలను, ప్రజాసంఘాలను, బూర్జువా పార్టీలను సహితం రానివ్వకుండా అడ్డుకున్నారన్నారు. పోలీసు ఫోర్స్‌తో ముందస్తుగా అరెస్టులు చేసి వారిని ధర్నాలు, ర్యాలీలు చేయకుండా అడ్డుకున్నారని తెలిపారు. విషయం బయటకు రాకుండా అణిచివేశారని... మీడియాను కూడా బెదిరించి కంట్రోల్ చేశారన్నారు. ప్రజాధనం వృధా చేసిన కేసీఆర్ దే పూర్తి బాధ్యత అని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు.

# కేసీఆర్ ను ఓడించే మొగోడు రేవంతే

- కాంగ్రెస్ మొదట గెలిచే సీటు కామారెడ్డే
- మురళీధర్ రావును జైల్లో వేయాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**విశాలభారతి,హైదరాబాద్:** ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ తిన్న సొమ్ము అంతా కక్కిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కటాకటాల్లోకే అని అన్నారు. చైనా లాంటి దేశాల్లో ప్రాజెక్టులు కుంగితే ఉరి తీసే వారని చెప్పుకొచ్చారు. ఈఎన్సీ మురళిధర్ రావుకు సర్టిఫికెట్ ఎవడు ఇచ్చాడో తెలియదన్నారు. మురళీధర్ రావుకు కనీస జ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. దొర సంతకం పెట్టమనగానే పెడుతావా.. మురళిదర్ రావు ను జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి కామారెడ్డిలో పోటీ చేస్తే.. కాంగ్రెస్ మొదట గెలిచే సీటు అదే అని.. కేసీఆర్‌ను ఓడగొట్టే మొగోడు రేవంత్ రెడ్డే అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.





# ఓటర్ చైతన్య యాత్రను విజయవంతం చేయండి

**జస్టిస్ చంద్రకుమార్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఓటర్ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని మాజీ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఓయూలో ఆర్ట్స్ కళాశాల వద్ద శుక్రవారం జాగో తెలంగాణ ,తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారిగా చేపట్టనున్న ఓటర్ చైతన్య యాత్రను అయిన జెండా ఊపి ప్రారంభించారు. మాజీ ఐఏఎస్ ఆకునూరి. మురళీ మాట్లాడుతూ. నేటి నుండి ఉమ్మడి నల్గొండ యాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 42 రోజుల పాటు యాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు. మత విద్వేషాలు, అవినీతి నియంతృత్వ దోపిడీ పాలనను ఓడించలనే నినాదం తో ఈ యాత్రను చేపట్టినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రొపెసర్స్ లక్ష్మీ నారాయణ, ప్రో.పద్మజా షా, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు వినాయక్ రెడ్డి, హోన్వేష్, చలపతిరావు, ప్రదీఫ్, ఎస్.ఎల్.పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీలు బీసీ ముఖ్యమంత్రి ప్రకటించాలి

**బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరేడి భూపేష్ సాగర్**



ముషీరాబాద్,విశాల భారతి: రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి తరహాలో అన్ని పార్టీలు బిసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరేడి భూపేష్ సాగర్ డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రకటించకపోతే అన్ని రాజకీయ పార్టీలో గెలిచిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలందరూ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి బహుజన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. శుక్రవారం బషీర్బాగ్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న రాజకీయ పార్టీలను భూస్థాపితం చేయాలన్నారు. కొన్ని పార్టీలు పేరుకే బీసీల జపం చేస్తున్నాయని ఈ వైఖరిని విడనాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజకుమార్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్, అడ్వకేట్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
GENERAL PAGE
1 ANNIVERSARY
vishalabharathi Telugu Daily


శనివారం,
28.10. 2023
హైదరాబాద్

## క్రీడాకారునికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నేత నాతరీ స్వామి

**బెల్లంపల్లి, విశాలభారతి:** మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని మైలారం గ్రామానికి ఒక నిరుపేద కుటుంబానికి చెందిన రెడ్డి గంగన్న(19) ఇంటర్ విద్యార్థి మంచి క్రీడాకారుడు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పథకాలు సాధించాడు. అనుకోకుండా అనారోగ్య సమస్య తలెత్తడంతో మంచిర్యాల తనస్వి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. రెడ్డి గంగన్న మిత్రులు ఈ సమస్యనీ బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి దృష్టికీ తీసుకురావడంతో వెంటనే తన వంతు సాయం కింద 2,000 నగదు అందజేసారు, ఇదే విధంగా నాతరీ స్వామి ని ఆదర్శంగా తీసుకోని డోల్కసి సత్యనారాయణ 500/ రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సందనవేనీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేస్తాం

- **నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు**
- **సాయిని ప్రసాద్ నేత**



**బెల్లంపల్లి,విశాలభారతి:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జాతి ముద్దుబిడ్డ, నిత్యం ప్రజలతో మమేకమై జీవించే దుర్గం చిన్నయ్య గెలుపుకోసం తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం ఓయూ జేఏసీ పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత తెలిపారు. శుక్రవారం రోజున బెల్లంపల్లిలో నిర్వహించిన స్థానిక కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి విద్యార్థి సంఘ సభ్యులందరినీ కలిసి వారితో చర్చించారు. జాతి ముద్దుబిడ్డగా, అలుపెరుగని ప్రజా నాయకుడిగా బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలల్లో అభివృద్ధి పరచాలని ధ్యేయంతో పనిచేస్తునటువంటి ప్రజానాయకుడు దుర్గం చిన్నయ్య అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి విజయానికి విద్యార్థి సంఘం క్రియాశీలకంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. నేతకాని సమాజానికి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపును ఇచ్చి చట్టసభల్లో అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అని కొనియాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వైపే నేతకాని సమాజమంతా అండగా ఉండాలని, అన్ని నియోజకవర్గాలలో తమ జాతి బిడ్డలు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి బోర్లకుంట రాజేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం ప్రశాంత్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుర్గం భానుప్రసాద్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు కామెర ఉదయ్ కుమార్ నేన్నెలా మండల అధ్యక్షులు క్రాంతి తాండూరు మండల అధ్యక్షుడు రమేష్ వేమనపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ కాసిపేట మండల అధ్యక్షుడు సురేష్ డోలి చోదన్ , టీఆర్ఎస్ యూత్ నాయకులు కొండి కొప్పుల పవన్ కుమార్ , బాలు , ప్రణయ్ ఇతర విద్యార్థి మిత్రులు పాల్గొన్నారు.

## నేడు చేవెళ్లకు కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ రాక



**చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా**

చేవెళ్ల,విశాలభారతి: చేవెళ్లకు నేడు (అక్టోబర్ 28) కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రానున్నారని చేవెళ్ల నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం ఆరు గంటలకు చేవెళ్ల మండల కేంద్రంలోని శంకర్ పల్లి చౌరస్తా వద్ద జరిగే కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్నర్ మీటింగ్ కు వారు హాజరు కానున్నట్లు తెలిపారు. వారితో పాటు ఈ మీటింగ్ కు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, మాజీ టీపీసీసీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ పెద్దలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆయా మండలాలకు చెందిన వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## దళితుల భూమి జోలికొస్తే సహించేది లేదు

**సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్**

**చేవెళ్ల, విశాలభారతి:** చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు గ్రామంలోని దళితుల భూ సమస్యలపై సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుద్దాగు గ్రామంలో గత మూడు తరాలుగా రైతులు భూములలో కబ్జాలో ఉన్నారని కానీ కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకర్లు వారిని బెదిరిస్తున్నారన్నారు. మూడు తరాలుగా కబ్జాలో ఉన్న రైతులకు గత పాలకులు పట్టాలు ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. కబ్జాలో ఉన్న రైతులకు పట్టాలు ఇచ్చేంతవరకు సీపీఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. కబ్జాలో ఉన్న రైతులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని తెలిపారు. రైతులకు పట్టాలు వచ్చేంతవరకు సీపీఎం పార్టీ నిరంతరం పోరాటం సాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం కన్వీనర్ అల్లి దేవేందర్, తలారం గ్రామ సర్పంచ్ సురేందర్, దుద్దాగు గ్రామ కార్యదర్శి నరసింహ, రైతు సంఘం నాయకులు శ్రీనివాస్, పెంటయ్య, గ్రామ దళిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకీ ఒక్క అవకాశం ఇవ్వండి

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్,తోర్తి, దొంచందా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో అవినీతి అరాచక పాలనను కొనసాగించి ప్రజాధనాన్ని లూటీ చేశారని అన్నారు. వందల కోట్ల రూపాయలు ప్రజల దగ్గర నుంచి దోచుకున్న ప్రశాంత్ రెడ్డి ఇప్పుడు చీరలు, హెల్మెట్లు ఇచ్చి ప్రజలను యువతను మభ్యపెట్టాలని చూస్తున్నారని తెలిపారు.

తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో డబుల్ బెడ్ రూం ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు.ప్రజలను మోసం చేసిన ప్రశాంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12వేల సాయం అందిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని అన్నారు.పింఛను 4వేలు రూపాయలకు పెంచుతామని ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.పసుపు పంటకు 12వేల నుండి 15వేల వరకు మద్దతు ధర కల్పిస్తామని అన్నారు.ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు.యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డులు అందిస్తామని ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.అనంతరం తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు ఉత్కం నర్సాగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సతీష్ కుమార్ ను గజమాలతో సత్కరించిన ప్రజాప్రతినిధులు

**సైదాపూర్,విశాలభారతి:** మండలంలోని లస్మన్నపల్లె గ్రామానికి శుక్రవారం విచ్చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబును మండల ప్రజా ప్రతినిధులు గజమాలతో సత్కరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ ...సంక్షేమం అభివృద్ధి ప్రజా రంజక పాలన చేస్తున్న కెసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని అలాగే కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించిన వారిలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బిల్ల వెంకటరెడ్డి, సర్పంచులు చందా శ్రీనివాస్, కాయిత రాములు, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

**బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్**




**సైదాపూర్, విశాలభారతి:** మండలంలోని వెన్నంపల్లి సోమరం ఎగ్లాస్పూర్ దుద్దెనపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. తెలంగాణలో అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతిగడపకూ వెళ్లి వివరించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతిఒక్కరికీ వంట గ్యాస్ రూ.400కే అందిస్తామని తెలిపారు. ఈసారి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే నన్ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కొండ గణేష్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సోమరపు రాజయ్య సింగల్ విండో అధ్యక్షులు బిల్ల వెంకట్రెడ్డి సర్పంచులు అబ్బిడి పద్మా రవీందర్ రెడ్డి ఆవునూరు పాపయ్య పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్ కొత్త రాజిరెడ్డి తాటిపల్లి యుగంధర్ రెడ్డి ఎగ్లాస్పూర్ మాజీ సర్పంచ్ చిక్కుల సంపత్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమాండ్ల సురేష్ గౌడ్ పైడిపల్లి అరవింద్ యూత్ అధ్యక్షులు ఎనమల్ల రమేష్ దొనీకిన సులోచన పాకాల రమేష్ దోకిడి తిరుపతి కొడగాని మోహన్ రావు మోకిది తిరుపతి దేవరాజు మహేష్ డప్పు కళాకారులు కళాకారులు మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.



## నియోజకవవర్గంలో బిజేపి జెండా ఎగరేస్తాం

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అమురాజుల శ్రీదేవి**

**బెల్లంపల్లి, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని బిజెపి, కన్నెపల్లి మండల అధ్యక్షులు రామన్న యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి బెల్లంపల్లి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. భారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితులై పార్టీలో చేరిన ప్రతి ఒక్క యువకునికి కాంగ్రెస్ పార్టీ నాయకునికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నామని తెలియజేశారు. తెలంగాణలో బెల్లంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరే వేయడం కొరకు నిరంతరంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజులాల్ యాదవ్, బిజెపి కన్నెపల్లి మండల అధ్యక్షులు రామన్న యాదవ్, పార్టీలో జాయిన్ అయిన వారిలో శ్రీనివాస్ జజ్జరవెల్లి కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తదితర యువకులు పాల్గొన్నారు



## సంక్షేమం కోసం కేసిఆర్ ఆరాటం

- **అధికారం కోసం కాంగ్రెస్, బీజేపీ లు వెంపర్లాడుతున్నయి**
- **బిఆర్ఎస్ సైనికులు ప్రతి గడపకు వెళ్లి లబ్దిదారుల ఓటు అడగాలి**
- **ముప్కాల్,మెండోర మండలాల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ,విశాలభారతి:** పుట్టిన బిడ్డ తల్లి ఒడిలో పదిలంగా ఉన్నట్టు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసిఆర్ పాలనతో పదిలంగా ఉందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్, మెండోర మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం ఆయా మండలాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,రాజ్య సభ సభ్యుడు సురేష్ రెడ్డితో పాటు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డా.మధుశేఖర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోటపాటి నర్సింహనాయుడు స్థానిక మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధినీ పలువురు వక్తలు కార్యకర్తలకు వివరించారు.కారు గుర్తుకు ఓటు వేసి ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తన బలం,బలగం బాల్కొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే అని అన్నారు.తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని ఏమిచ్చినా కార్యకర్తల రుణం తీర్చు కోలేనిది అన్నారు.ఎన్నికలు రాగానే కొంత మంది ఊళ్ళ మీద పడి లేనిపోని ఆరోపణలు చేస్తూ మభ్యపెట్టే హామీలు గుప్పిస్తూ ప్రజలను కన్ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేస్తారని అట్లాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి అన్నారు. తెలంగాణ సంక్షేమం కోసం కేసిఆర్ ఆరాట పడుతుంటే అధికారం కోసం కాంగ్రెస్, బీజేపీలు వెంపర్లాడుతున్నయనీ అన్నారు. వాళ్ళు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమీ చేయరు గాని తెలంగాణలో మాత్రం అన్ని ఇస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.60 ఏళ్లు అరిగోస పెట్టి నేడు గ్యారెంటీల పేరుతో వస్తున్న కాంగ్రెస్ మోసపు హామీలు నమ్మొద్దనీ అన్నారు.రైతుబంధు ఇవ్వొద్దని ఎన్నికల కమిషన్ కు లేఖ రాసి రైతు పట్ల ఉన్న తమ కుటిలరాజకీయ వైఖరి బయట పెట్టుకున్నారని తెలిపారు.కాంగ్రెస్ తోని రైతులకు కరెంట్ కటకటే అన్నారు.నమ్మి ఓట్లు వేసిన పాపానికి కర్ణాటక రైతులు రోడ్లు ఎక్కి ఆందోళనలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు,రైతులు మోసపోవద్దని అన్నారు.ముప్కాల్, మెండోర మండలాలు ఏర్పాటు చేసుకొని వందల కోట్లతో అభివృద్ధి పనులు చేసూ కున్నమని అన్నారు.ఆసరా పెన్షన్లు,రైతు బంధు ,రైతు భీమా,కళ్యాణ లక్ష్మి,సీఎం ఆర్ఎఫ్ లబ్దిదారులే సుమారు 90% ఉన్నారని ఆ లబ్దిదారులతో ఓట్లు వేయిస్తే భారీ మెజార్టీ వస్తుందని తెలిపారు.కార్యకర్తలు ఆ స్థాయిలో పని చేయాలనీ కోరారు.అనంతరం మోర్తాడ్,బుసాపూర్, సావేల్,దూదిగాం,మెండోరా,పోచంపాడ్ అమెరాయ్ కాలనీ నుండి పలువురు మంత్రి వేముల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి మంత్రి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



## మంత్రి అండతో విచ్చలవిడిగా గంజాయి సరఫరా

**బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ**

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి అండతో బిఆర్ఎస్ నాయకులు విచ్చలవిడిగా గంజాయి సరఫరా చేస్తున్నారని బాల్కొండ బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం బడాభీంగల్,చేంగల్ గ్రామాలలో ఆమె ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్ రెడ్డి అండదండలతో స్థానిక బిఆర్ఎస్ నాయకులు భీమ్‌గల్ మండలాన్ని మొత్తం గంజాయిమయం చేసి యువత జీవితాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలో విచ్చలవిడిగా ఇసుక మాఫియా నడుస్తుందన్నారు. నిజామాబాద్ రైతుల చిరకాల కోరికైన పసుపు బోర్డును ఎంపీ అర్వింద్ హామీ మేరకు తెలంగాణాకు తీసుకువచ్చారన్నారు. గ్రామాల్లో తిరుగు తుంటే మహిళలకు పెన్షన్లు,డబల్ బెడ్ రూం ఇండ్లు లభించక వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో బిజెపి డబల్ ఇంజిన్ సర్కార్ వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఎన్నికలు రాగానే దొంగ హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు.అలాంటి వారిని నమ్మ కుండా ప్రజల శ్రేయస్సు కోరుకునే బిజెపి పార్టీకీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల లాగా స్వార్థపూరిత రాజకీయాలు అన్నపూర్ణమ్మ చేయదని,బాల్కొండ ప్రజలను తన సొంత బిడ్డలుగా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.గ్రామాల్లో బిజెపి పార్టీ చాలా బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో బాల్కొండలో బిజెపి జెండా ఎగరేయడం ఖాయమన్నారు.అనంతరం మోర్తాడ్ మండలం తిమ్మాపూర్,గాండ్ల పేట్ గ్రామాలకు చెందిన పలువురు బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు మారంపల్లి గంగాధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, మండల అధ్యక్షుడు మహిపాల్,భీమ్‌గల్ పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర్ నర్సయ్య, కిషన్,మోహన్,న్యాతి మోహన్,భూమన్న, సుజిత్,దినేష్,నికేష్,వెంకట్ గౌడ్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని రెహమాన్ ఫంక్షన్ హాల్ గ్రౌండ్ వద్ద ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరవుతున్న ప్రజా ఆశీర్వాద సభ కు జరుగుతున్న స్టల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటుగా మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్ .మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం,సర్పంచ్ లు సంగప్ప,రాజు, రాజు నాయక్, సంజీవ్ సాగర్, హిదాయత్ అలి,వంశిధర్ రెడ్డి, అంజా గౌడ్,పాల్గొన్నారు.



## కేదార్నాథ్ జగద్గురుని దర్శించుకున్న షట్కార్

**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ లోని మఠం రేవనయ్య స్వామి ఇంటి వాస్తు పూజ కార్యక్రమానికి విచ్చేసిన కేదార్నాథ్ భీమాశంకర్ లింగ్ శివాచార్య ను దర్శించుకున్న నగేష్ కుమార్ శేట్కర్. వారితోపాటు కౌన్సిలర్ వివేకానంద .చా[illegible] .దు.బసవరాజ్ శంకరయ్య స్వామి పాల్గొన్నారు

మిగతా 4 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
1 ANNIVERSARY
vishalabharathi Telugu Daily


# ఉద్యమకారుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

- **తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు అడ్వకేట్ నగేష్ రాథోడ్,దొడ్డా**



**నేరేడుచర్ల విశాల భారతి:** ఉద్యమకారుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు అడ్వకేట్ నగేష్ రాథోడ్,దొడ్డా నరసింహారావు ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మలిదశ ఉద్యమకారులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 29 న హుజూర్ నగర్ లోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్న తెలంగాణ ఆత్మీయ ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రము వచ్చి 9 సంవత్సరాలు అయినా కూడా ఉద్యమకారులు ఈ నాటికి పదవులకు నోచుకోలేదని,వారి ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక అవమానాలు భరించి ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు.నియోజకవర్గం లో ఉన్న ఉద్యమకారులు అందరూ ఏకమై ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి విచ్చేయుచున్నారని, ఈ సమావేశంలో ఉద్యమకారులకు జరిగిన అవమానాలు అవరోధాలు మన సాధక బాధలు మన నాయకుడికి చెప్పే టైం మనకు ఆసన్నమైందని కాబట్టి దయచేసి అన్ని గ్రామాలలో ఉన్న ఉద్యమకారులు సహచర మిత్రులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు దొడ్డ నరసింహారావు,చిలక రాజు అజయ్,శంబిరెడ్డి,పిడమర్తి అంజి,కొణతం సత్యనారాయణ రెడ్డి, ఇంజమూరి రాజేష్,హెమ్లు నాయక్,అన్ని గ్రామాల ఉద్యమకారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల బాలరాజ్

**భువనగిరి టౌన్ విశాల భారతి:** కాంగ్రెస్ సేవాదళ్ అల్ ఇండియా ప్రెసిడెంట్ లాల్ జి దేశయ్ తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మద్దెల జితేందర్ నియామక పత్రం అందజేశారు . రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శిగా పిట్టల బాలరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 1989 లో ఎన్ ఎస్ యు ఐ కార్యకర్త గా 1999 లో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా 2001 నుంచి సేవాదళ్ లో మండల జిల్లా రాష్ట్ర కమిటీ పదవులు చేశాను 2002 లొ సేవాదళ్ అకాడమీ లొ 16 రోజులు గట్ట ప్రభ కర్ణాటక రాష్ట్రం లొ శిక్షణ పొందారు .ఆ సందర్భంగా ఎన్ టి సి పత్రం అందజేశారు జిల్లా చైర్మన్ గా ఉమ్మడి నల్గొండ జిల్లా సేవాదళ్ తరుపున 2019 లో రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా 2023 లో రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు 2014 లో కాంగ్రెస్ పార్టీ 5 వార్డు కౌన్సిలర్ గా పిట్టల సునీతా బాలరాజ్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారికి మరియు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సేవాదళ్ నాయకులు కార్యకర్తలు ముందుండి పని చేస్తారని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సన్మానం చేసిన నాయకులు పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ వాడిచర్ల కృష్ణ యాదవ్ మాజీ కో ఆపషన్ మెంబర్ సయ్యద్ ముల్తనీషా తాడూరి నర్సింహా సేవాదళ్ టౌన్ ప్రసిడెంట్ డాకూరి ప్రకాష్ జంగిటి వినోద్ కుమార్ గుర్రాల శ్రీనివాస్ గుర్రం శ్రీను వర్రే నర్సింహా కాలేరు వినోద్ పార్వతి మల్లేష్ పాల్గొన్నారు.



# విద్యా, వైద్యం, ఉపాధి సాధన కోసం నేటి యువత ఉద్యమించాలి

- **ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు**

**కోదాడ విశాల భారతి:** విద్యా, వైద్యం, ఉపాధి బిక్ష కాదని అవి రాజ్యాంగం కల్పించిన హక్కులు అని వాటిని సాధించుకోవడం కోసం నేటి యువత, నిరుద్యోగులు పాలకవర్గాలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైనదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు పిలుపునిచ్చారు. స్థానిక కోదాడ పట్టణంలోని భూపేష్ భవన్ లో ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కొండల్ మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య పొత్తిళ్లలోనే ఎన్నో ఉద్యమ ఆటుపోట్లను ఎదుర్కొని యువజన హక్కుల సాధనకు, సామాజిక అభివృద్ధికి పాటుపడుతూ యువజన ఉద్యమాల వేదికగా ముందుకు సాగిపోతున్నదని అన్నారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, విద్య వైద్య రంగాలను పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోనే ఉండాలని, అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం మరియు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ ను రూపొందించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ సమర శంఖారావం పూరిస్తుందని అన్నారు. ఈనెల 29, 30వ తేదీలలో రెండు రోజులపాటు హైదరాబాద్ మహానగరంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభకు సూర్యాపేట జిల్లా నుండి యువకులు, నిరుద్యోగులు వేలాదిగా తరలివచ్చి ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తామని దాని ద్వారా ఆ నిర్దిష్ట ఖాళీలను నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా కచ్చితంగా భర్తీ చేస్తామని మేనిఫెస్టో లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీ పాషా, మోతిన్, రాము, నసీర్, జానీ, సైదులు, నాగులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మీద బిఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు

**నేరేడుచర్ల విశాల భారతి :** నల్లగొండ ఎంపీ, హుజూర్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై,కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటు అని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఢిల్లీలో ఎలక్షన్ కమిషనర్ని కలిసి నవంబర్ 3 తర్వాత ప్రభుత్వం అధికారంలో ఉండదు కాబట్టి రైతుబంధు,దళిత బందు,ఇంకా అన్ని పథకాలు కూడా నవంబర్ 2 లోపలే నిధులు విడుదల చేసి ఇవ్వాలని చెప్పారని అన్నారు. కానీ ఈ పథకాలను ఆపివేయమని ఎక్కడ కూడా మాట్లాడలేదని అన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో శానంపూడి సైదిరెడ్డి ఓడిపోతున్నాననేటువంటి భయంతో వారి పక్కన ఉన్న అనుచరులు మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని,దాన్ని తట్టుకోలేనటువంటి సైదిరెడ్డి కావాలనే ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు వక్రీకరించి విష ప్రచారం చేయటం నిజంగా ఇది హేయమైన చర్య అని అన్నారు. సిగ్గు లేకుండా అధికార పార్టీ వాళ్లు రోడ్లెక్కి ధర్నాలు చేయడం ప్రజలని మళ్లొకసారి మోసం చేయడమే తప్ప మరొకటి లేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చెప్పేటువంటి మాటలు వక్రీకరించి చెప్పేటువంటి విషయాలు ఏ ఒక్క రైతు గాని ఏ ఒక్క దళితులు గాని మీ మాటలు నమ్మేటువంటి పరిస్థితి లేదని అన్నారు. దళితులు,రైతులు,యువకులు,మహిళలు అందరూ కాంగ్రెస్ వెంట నడిచేందుకు,కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి గ్రామంలో కూడా కంకణం కట్టుకొని ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని ఓడించి ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటుగా అన్ని గ్రామాల ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని మాటలు చెప్పినా,ఎన్ని ధర్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ బచ్చల కూరి ప్రకాష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి ,గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు సత్తార్ ,మామిడి శ్రీను,జయకర్,సంజీవరెడ్డి విజయ్ వెంకటేశ్వర్లు, భుజంగరావు,జమ్మయ్య, సామేలు,ఫకీర్ మహమ్మద్, పెండ వెంకన్న,వెంకటేశ్వర్లు సామేలు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ను మూడోసారి సీఎం చేయడమే లక్ష్యం

- **మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి**

**జఫర్ గడ్ విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయటం జరుగుతుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా నాయకులు అన్నం బ్రహ్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడవ సారి కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకి చెందిన పలువురు స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు ఓబిసీ మోర్చా మండల అధ్యక్షులు యాదగిరి, మాజీ వార్డ్ సభ్యులు రాములు, బీజేపీ నాయకులు అన్నెపు రామస్వామి, గ్రామశాఖ ఉపాధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హామీలు పూర్తిగా విఫలం

- **టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చందా మధు**



మణుగూరు విశాల భారతి : బీఆర్ఎస్ పార్టీ 2018లో ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు రైతుల రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలం అయినది అనిటిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చందా మధు అన్నారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇస్తామన్న హామీ కలగానే మిగిలిపోయిందన్నారు.దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ ఇచ్చిన పాపాన పోలేదు, పోడు భూముల సమస్య సమస్యగానే ఉంది ,సంపూర్ణంగా సమస్యను తీర్చలేదు, యువతకు ఉద్యోగ కల్పన జరగలేదు, నిరుద్యోగ భృతి ఇస్తానని నెరవేర్చలేదు, ఆసరా పెన్షన్ విషయంలో అర్హులైనటువంటి చాలామందికి అన్యాయం జరిగింది అన్నారు. అసెంబ్లీ సాక్షిగా రైతులకు ఇస్తానన్నటువంటి ఉచిత ఎరువుల హామీ ఎటు వెళ్లింది. ఇట్లా చెప్పుకుంటూ పోతే 2018లో ఇచ్చినటువంటి హామీల విషయంలో టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలం అయినది అని వారు తెలిపారు. ఇప్పుడు కొత్తగా మేనిఫెస్టోలో హామీలు పెట్టి మళ్లీ ప్రజలను మోసం చేయడానికి ప్రజల వద్దకు వస్తున్నారు. దయచేసి ప్రజలు గమనించాలి ఈసారి మనం మోసపోవద్దు పినపాక నియోజకవర్గం విషయానికి వస్తే బిఆర్ ఎస్ నాయకులు స్కీముల పేరుతో స్కాములు చేసి డబ్బులు దండుకున్నారన్నారు.దళిత బంధు పేరుతో యువతకు ఆశ చూపించి దళిత బంధు రాకుండానే వారి దగ్గర కమిషన్లు తీసుకున్నటున్నారు అని ఎద్దేవా చేశారు. ఈసారి ప్రజల పక్షాన నిలబడే నాయకునికి ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అన్నారు.

# బంగారం చోరీ



**నేరేడుచర్ల విశాల భారతి:** మూడు తులాల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నర్సయ్యగూడెంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం పెద్ది అప్పి రెడ్డి (70) దసరా పండుగ రోజున ఇంటికి తాళం వేసి తన భార్యతో కలిసి రామగిరి నేరేడుచర్ల లో ఉంటున్న తమ రెండవ కూతురు యల్మల చెరువు లలిత ఇంటికి వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటికి తిరిగి రాగా ఇంటి తాళం పగలగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంటి లోపలకి వెళ్ళి చూడగా దేవుని గదిలో బట్టలు, సామగ్రి చిందర వందర గా పడి ఉన్నాయి. పర్సులో దాచిన మూడు తులాల బంగారు నెక్లెసు , 20 వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారు. బాధితుడు పెద్ది అప్పిరెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.



# పేదింటి ఆడబిడ్డకు పెళ్లి కానుక

- **సర్పంచ్ గాలి రామకృష్ణ యాదవ్**

విశాల భారతి : పేదింటి ఆడబిడ్డకు పెళ్లి కానుకగా పట్టు చీర సమర్పించినట్లు సర్పంచ్ గాలి రామకృష్ణ యాదవ్ తెలిపారు. గరిడేపల్లి మండలం వెంకట్రాపురం గ్రామంలో పేదింటి ఆడబిడ్డ పెళ్లి కానుక సందర్భంగా కీసరి నాగయ్య జ్యోతిల ఏకైక పుత్రిక పావనికి శుక్రవారం గ్రామ సర్పంచ్ గాలి రామకృష్ణ యాదవ్ తన యొక్క ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన పేదింటి ఆడబిడ్డ పెళ్లి కానుక కార్యక్రమం కింద క్రమం తప్పకుండా గ్రామ ఆడబిడ్డలకు పట్టుచీర సమర్పించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లడుతూ మనసున్న మహారాజు పేదలంటే ప్రాణమిచ్చే జనబంధువుడు ఆకలితో బీదవాడు ఇంటికి పోతే కడుపునిండా అన్నం పెట్టే దయగల ధర్మరాజు అని అన్నారు. మంచికి మారుపేరు నిజాయితీకి నిలువుటద్దం ప్రజలే తన జీవితంలా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా ఒక పెద్దన్నల ఉంటూ అన్నా అంటే నేనున్నానంటూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని కలుపుకుపోవాలనే మంచి మనసున్న మహారాజు అని గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఎంపీటీసీ కడియం వెంకట్ రెడ్డి స్వప్న గ్రామ ఉపసర్పంచ్ ,పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ఐక్యతతోనే మాలల అభివృద్ధి

**తొర్రూరు విశాల భారతి:** ఐక్యతతోనే మాలల అభివృద్ధి సాధ్యమని మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ అన్నారు.తొర్రూరు డివిజన్ కేంద్రంలో మాల మహానాడు ఆవిర్భావ వేడుకలు సంఘ డివిజన్ అధ్యక్షుడు గొడిశాల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మహేష్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మాలలు క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. మాలల సమస్యల పరిష్కారం, అభ్యున్నతి కై 2006 అక్టోబర్ 27 న అద్దంకి దయాకర్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ ఏటూరు నాగారం కేంద్రంగా తెలంగాణ మాల మహానాడు పురుడు పోసుకుందని తెలిపారు. అంచెలంచెలుగా సంఘం విస్తరించి నేడు జాతీయ మాలమహానాడుగా విస్తరించి అనేక పోరాటాలకు చిరునామాగా నిలిచిందన్నారు. దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ,మాలల అస్థిత్వమే లక్ష్యంగా బుద్ధుడు,పూలే, అంబేద్కర్ ల సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకెళ్ళడంలో మాల మహానాడు కృషి ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యనమల రాకేష్, ఎడ్ల రాజు, యనమాల క్రాంతి, మనోజ్ కుమార్, అనిల్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాదులో బెంచ్ ప్రెస్ పోటీలో సత్తా సాటిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు

**భద్రాచలం విశాల భారతి:** హైదరాబాదులోని షేక్ పేటలో జరిగిన రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీస్టల్ జిమ్ కు చెందిన మహంతి వెంకట కృష్ణాజి( సుధా జ్యువెలర్స్ అధినేత ) బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకం సాధించగా భద్రాచలం ప్రముఖ హాస్పటల్ ( మిమ్స్ హాస్పటల్ )కు చెందిన ఆర్థోపెడిక్ డాక్టర్ గురు తేజ ఈ క్రీడాకారున్ని ఈరోజు ఉదయం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల మధ్య లోకృష్ణాజిని అభినందించారు. ఈ సందర్భంగా గురు తేజ డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలుపుతూ ప్రతి ఒక్కరూ కూడా ఆహార నియమాలతో పాటు ఒక గంట వ్యాయామం తప్పనిసరి అని చెప్పారు.ఈ క్రీడాకారుడు వయసు 50 సంవత్సరాలు పైబడిన కానీ శారీరక ఫిట్నెస్ మాత్రం యువకుడు లాగానే కనిపిస్తుందని చెప్పి యువకులందరూ కూడా ఈ క్రీడాకారుడు మహంతి వెంకట కృష్ణాజిని ఫిట్నెస్ విషయంలో ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. బంగారు పతకం సాధించినందుకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిమ్ కోచ్జీవి రాంరెడ్డి సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు పాల్గొన్నారు

# పాలేరు బీఆర్ఎస్ పార్టీ సభకు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

- **గైగొల్లపల్లి గ్రామానికి చెందిన అల్లి అనసూర్య మృతి మరి కొంతమంది పరిస్థితి విషమం**



**పాలేరు విశాల భారతి:** కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచెర్వులో కేసీఆర్ సభకు వెళ్తున్న గైగొల్లపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ నాన్ తండా మూలమలుపులో పల్టీ కొట్టీ ప్రమాదానికి గురైంది .ట్రాక్టర్లో 26 మంది బిఆర్ఎస్ ఆశీర్వాద సభకు వెళ్తున్న వారు ఉన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని కూసుమంచి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించడానికి తీసుకు వెళుతుండగా అల్లి అనసూర్య మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరో 7గురికి తీవ్ర గాయాలు కాగా వారిని మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. విషయమై ప్రమాదం జరిగిన సంఘటనకు వెళ్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**జఫర్ గడ్ విశాల భారతి :** రానున్న శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని తమ్మడపల్లి ఐ.రామచంద్ర తండా,లక్ష్మి నాయక్ తండాలో జడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయని మునుపెన్నడూ లేని విధంగాగత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన,వెనుకబడిన బలహీన వర్గాలు,కేసీఆర్ ప్రభుత్వంలో కెసిఆర్ కిట్ , రైతుబంధు,రైతు బీమా,24 గంటల కార్యక్రమం,యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం బలహీన వర్గాలకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. మరొక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి కడియం శ్రీహరిని గెలిపించు కుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు గాదేపాక అనిత సుధాకర్ బాబు, మంద మల్లయ్య,గ్రామ ఇన్చార్జిలు కొత్త సామ్రాజు, రామరాజు,మంద రాజయ్య, కుంబోజి శ్రీనివాస్,నాగరాజు, మల్లేష్,పెండ్లి శ్రీనివాస్,జోగు స్వామి తదితరులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ లోకి కార్పోరేటర్ సింగిరెడ్డి శిరీష, రవి కుమార్ ముదిరాజ్ (బిత్తిరి సత్తి)

- పార్టీలోకి స్వాగతం పలికిన మంత్రి హరీశ్ రావు
- కాంగ్రెస్ అంటేనే మాటలు, ముఠాలు, మంటలు
- ఎవరు ఎన్ని ట్రిక్కులు చేసిన హ్యాట్రిక్ కొట్టేది కేసీఆర్

**హైదరాబాద్ ,విశాలభారతి:**కెసిఆర్ ది రైతుల ఎజెండాని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. నీళ్ళు ఇవ్వడం,రైతు బంధుఇవ్వడం, కరెంట్ ఇవ్వడం, అంబేడ్కర్ విగ్రహం కట్టడం కష్టం కానీ వాటిని నిజం చేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కిందన్నారు.బూతులు మాట్లాడేవాళ్ళు కాదు, భవిష్యత్ నిర్మించే వాళ్ళు కావాలని హరీష్ రావు వివరించారు. ఒకవైపు ఐటి పరిశ్రమలు, మరో వైపు వ్యవసాయం అభివృది చేసిన కెసిఆర్ కు ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.

**నాడు కరెంట్ కోటలు నీటి కష్టాలు**

నేడు నీళ్ళ కష్టం లేదు, కరెంట్ కోతలు లేవు, కానీ కాంగ్రెస్ హయాంలో లో అన్ని సమస్యలేని తెలిపారు. నాడు హైదారాబాద్ లో కరెంట్ కావాలని పారిశ్రామికవేత్తలు ధర్నాలు చేశారని గుర్తు చేశారు కానీ కెసిఆర్ పాలన లో 24 గంటల నిరంతర కరెంట్ అందుతోందన్నారు కరువు లేదు, కర్ఫ్యూ లేదని,హీరో సన్నీ డియోల్ ఇక్కడ అభివృది చూసి ఆశ్చర్య పోయారని వివరించారు.ఇక సూపర్ స్టార్ రజనీకాంత్ కూడా హైదరాబాద్ న్యూ యార్క్ సిటీలా తలపిస్తుందని చెప్పడం అందరికి తెలిసిందేనన్నారు.అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందింది. 7.7 శాతం గ్రీన్ కవర్ పెరగడం ,6.6 మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయని మంత్రి తెలిపారు ఆహార ఉత్పత్తి లో 99 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 2 కోట్ల 48 లక్షల ఉత్పత్తికి చేరడం అభివృద్ధి కదాని ప్రశ్నించారు.ఉప్పల్, మేడ్చల్, మల్కాజ్ గిరి.. సహా హైదరాబాద్ అన్ని నియోజకవర్గాలు గెలిపించాలని,జిహెచ్ఎంసి లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవదు సర్వేలు చెబుతున్నాయని జ్యోషం చెప్పారు. ఇక బిజెపి డక్ అవుట్ , కాంగ్రెస్ రన్ అవుట్ కావడం ఖాయం కాగా కేసీఆర్ సెంచరీ కొడతారుని ఆశాభావం వ్యక్తం చేశారు. దక్షిణ భారత దేశంలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డ్ కొట్టబోతున్నరని భవిష్యత్తును ప్రకటించారు.



# ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్ కి ఘన నివాళులు

**భద్రాచలం విశాల భారతి:** భద్రాచలం ఆదివాసి సమితి ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా స్థానిక పాత మార్కెట్లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు పూనెం కృష్ణ దొర, అడ్వకేట్ పాయం రవి వర్మ, సలహాదారు పూనెం. ఆదివాసి సీనియర్ నాయకులు పాయం వెంకయ్య, వీరభద్రం,సభ్యులు చిచ్చడి సత్యనారాయణ మూర్తి, , ఇర్ప శ్రీనివాస్ వర్మ, మహిళా చైతన్య శక్తి ఉపాధ్యక్షురాలు కొండ్రు సుధా రాణి,వట్టం కమల,సోయం కృష్ణవేణి నాయకులు తదితరులుపాల్గొన్నారు.



# తాజ్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మ దహనం


**భువనగిరి టౌన్ విశాల భారతి:** భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో కేటీఆర్ గారి పిలుపుమేరకురైతులకు ఇచ్చే రైతుబంధు మరియు దళితులకు ఇచ్చే దళిత బందును నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేశారు . దీనికి వ్యతిరేకంగా శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్, సీనియర్ నాయకులు, వార్డు మెంబర్లు ఓరుగంటి రమేష్, కోట గోవర్ధన్, గంజి సందీప్, పందుగ కిరణ్, రాంపల్లి అరుణ్ కుమార్, సోమన్న నగేష్, ఎస్ కే యాకూబ్, బొమ్మరపు బాలరాజ్ వెంకటేష్, బిట్కూరి లక్ష్మణ్, బీట్కూరి బాలరాజ్ ఓరుగంటి హరికృష్ణ, రాంపల్లి మల్లేష్, ఎస్.కె అహ్మద్, ఉడుత రాజు బషీర్, సోమల మహేష్, బిక్షపతి , బొమ్మరపు నవీన్ పల్లెపాటి సాయికుమార్ బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నష్టపోతున్న మత్స్యకారులు

- లాభార్జన పొందుతున్న కాంట్రాక్టర్లు

**అశ్వాపురం విశాల భారతి :** సంక్షేమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది, రాష్ట్ర సర్కార్ అర్హులను గుర్తిస్తూ ఎప్పటికప్పుడు ఫలాలు అందిస్తున్నది దీనిలో భాగంగానే మత్స్యకారుల అభివృద్ధికి ఇప్పటికే సొసైటీలను ఏర్పాటు చేసి సబ్సిడీలను అమలు చేస్తున్నది. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రాథమిక మత్స్య సహకార సంఘం నెల్లిపాక సొసైటీ వారు బొజ్జ, రవ్వ, మొసు మూడు రకాల చేప పిల్లలను మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్య శాఖ ఎడి బానోతు వీరన్న పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ రైతులకు చేప పిల్లలను అందించడం సంతోషమైన విషయమే కానీ వర్షాకాలం అయిపోవడంతో ఈ చేప పిల్లల్ని పెంచి అమ్ముకునే వరకు మాకు తీవ్రమైన నష్టాలు ఏర్పడుతున్నాయని మత్స్యశాఖ రైతులు ఆవేదన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచే అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నది. కాంట్రాక్టర్లు, నాణ్యత లేనివి తక్కువ సైజు గల చేప పిల్లలని పంపిణీ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సకాలంలో చేప పిల్లలను చెరువులోకి పోయనీ కారణంగా మేము నష్టపోతున్నామని రైతులు లబోదిబోమంటున్నారు. కనీసం చెరువులో 20 అడుగుల లోతు నీరు ఉంటేనే చేప పిల్లలని చెరువులోకి పోయాలి.చేప పిల్లలకి పోషణ కాలం ఎక్కువగా ఉంటుందని చెరువులలో నీరు ఎక్కువగా ఉంటేనే చేపలకు ఆహారం అంది బరువు పెరుగుతాయని, లేనిపక్షంలో ప్రభుత్వం ఎంత సబ్సిడీలో ఇచ్చినా కూడా మేము నష్టపోయే ప్రమాదం ఉందని తుమ్మలచెరువు మత్యా శాఖ రైతులు అంటున్నారు. మత్స్యకారులకు చేపలకు బదులుగా ప్రభుత్వం కులవృత్తి కింద మత్స్యకారులకు డబ్బుని ఏర్పాటు చేస్తే మత్స్యకార రైతులు చెరువులకు తగినట్టుగా చేప పిల్లలను తెచ్చి పెంపకము కొనసాగిస్తామని దీనివలన రైతు నష్టపోదని మత్స్యకార సహాయకర సంఘాలు వాపోతున్నారు.



# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి

- ఇంటింటికి ప్రచారంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి టౌన్ విశాల భారతి:** భువనగిరి మండలం లోని తాజ్ పూర్,హన్మాపురం గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో అనిల్ కుమార్ పాల్గొన్నారు. ప్రతీ ఇంటికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ప్రధాన కూడలి వరకు చేరుకున్నారు. వారితో పాటు కసిరెడ్డి నారాయణ రెడ్డి తంగెళ్ళపల్లి రవికుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తూ మార్పుని కోరుకుంటున్నారని అన్నారు. ఈ ధనిక రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం తప్ప ఎవరూ సంతోషంగా లేరని కుటుంబపాలనని గద్దె దించే సమయం వచ్చిందని ప్రజలకి తెలియజేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలని కోరారు.స్థానికుడైన నాకు అవకాశం ఇస్తే భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని తెలియజేసారు. భువనగిరి మండలం లోని అనంతరం తాజ్ పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్, వార్డ్ మెంబర్ (2nd) తో పాటు మరో 20 మంది నాయకులు కాంగ్రెస్ లో చేరారు.హన్మాపురం గ్రామంలో వివిధ పార్టీల నుండి 40 మంది కాంగ్రెస్ లోకి చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యకమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బెల్లంపల్లి టిక్కెట్ కొయ్యాల ఏమాజికి ఇవ్వాలి

- పార్టీ అధిష్టానం పునరాలోచించాలి
- బిజెపి నాయకుల డిమాండ్

**బెల్లంపల్లి,విశాలభారతి:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా కొయ్యాల ఏమాజికి టికెట్ ఇవ్వాలని బిజెపి నియోజక వర్గ నాయకులు , కార్యకర్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో కార్యకర్తలు , నాయకులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి మాట్లాడారు. గత ఎనిమిదేళ్లుగా బిజెపి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న కొయ్యాల ఏమాజికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకుండా, ఇటీవల పార్టీలో చేరిన శ్రీదేవికి టికెట్ ఇస్తున్నట్లు ప్రకటించడం శోచనీయం అన్నారు. నియోజక వర్గంలో బలహీనంగా ఉన్న బిజెపిని ఏమాజి పటిష్ట స్థితిలో చేర్చి గ్రామ స్థాయిలో బలోపేతం చేశారని అన్నారు. నెల రోజుల క్రితం బిజెపి లో చేరిన శ్రీదేవికి టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో పార్టీ అధిష్టానం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకత్వం చర్యల వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని శ్రీదేవికి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ఎమ్మెల్యే టికెట్ కొయ్యాల ఏమాజికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు దూది ప్రకాష్, సోమన్న , ప్రభాకర్, శ్రావణ్ కుమార్, నర్సింగ్, దశరతం, దుర్గం లక్ష్మణ్, స్వామి, సుభాష్ అజ్మీరా తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి ఉద్యమకారులను విస్మరించిన పార్టీలకు తగిన బుద్ధి చెప్తాం

**టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ**

**సికింద్రాబాద్, విశాలభారతి:** నిరుద్యోగులకు పూర్తి భరోసా కల్పిస్తూ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలను విడుదల చేయాలని,తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థుల త్యాగాలకు, పోరాటాలకు రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత కల్పించాలని టీఎస్ జేఏసీ ఓయూ జెఏసి చైర్మన్ గాదె వెంకట్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు త్యాగాల పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలువిస్మరిస్తున్నాయి. ఉద్యమ కాలంలో విద్యార్థులు రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను, ప్రజలను ఐక్యం చేసిన చరిత్ర విద్యార్థి ఉద్యమ నేతలకే ఉందని గుర్తు చేశారు. అంతటి త్యాగాలు ఉన్న విద్యార్థి ఉద్యమ నేతలను, ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రను నేటి రాజకీయ పార్టీలు నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని గంపెడు ఆశలతో గంటల తరబడి. రోజులు, నెలలు, ఏళ్లు గడిచినా నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతూ టీఎస్పీఎస్సీ, ప్రభుత్వం కుమ్మక్కై పేపర్ లీకేజీలు, ఉద్యోగాలు రాక నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేఏసీ,ఓయు జేఏసీ నాయకులు డాక్టర్ కందుల మధు, డాక్టర్ వెంకట గల్లా వెంకట్, సాగబోయిన పాపారావు, ఓదేలు,పూసల రమేష్, అందే కృష్ణ,జానీ, గద్ద క్రాంతి కిషోర్,నోముల వంశి యాదవ్ పాల్గొన్నారు.

# గుండెపోటు మహిళా మృతి.



**సైదాపూర్,విశాలభారతి:** గుండెపోటు నొప్పితో మహిళ మృతి చెందిన సంఘటన సోమారం లో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సైదాపూర్ మండలం లోని సోమారం గ్రామానికి చెందిన చిగుళ్ల లక్ష్మి (43) బుధవారం రాత్రి ఛాతిలో నొప్పి వస్తుందని చెప్పడంతో తన భర్త తిరుపతి దావకానకు తీసుకువెళ్ళగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి 9 గంటలకు నొప్పి విపరీతంగా రావడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమెకు భర్తతోపాటు కుమారుడు కుమార్తె ఉన్నారు.



# కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ నియోజకవర్గ వర్గ కార్యదర్శి

**మహబూబాబాద్ కురవి విశాల భారతి:**నియంతృత్వ పాలనతో ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ గారడి మాటలతో కుటుంబ పాలన కొనసాగిస్తున్న రాష్ట్ర పాలకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని సిపిఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ కురవి మండల కేంద్రంలో భూపోరాట వాసులతో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా సచివాలయానికి రాకుండా ఏకపక్ష విధానాలతో కుటుంబమే అధికార కేంద్రంగా ఫామ్ హౌస్ సీఎం గా పాలన సాగిస్తూ ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, ప్రతి పక్ష పార్టీలను నిర్వీర్యం గావిస్తూ, కార్మిక వర్గ పోరాటాలను అణగదొక్కుతూ, ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి, తమ గారడి మాటలతో ప్రజలను మభ్యపెట్టే విధానాలు ఎల్లకాలం కొనసాగవని, తెలంగాణ ప్రజలు నయా దొర కేసిఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనదని, శాశ్వతంగా ఫామ్ హౌస్ లో ఉండేటట్లు అన్ని వర్గాల ప్రజలు ఓటుతో తీర్పునివ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. పేదలు ఆక్రమించుకున్న భూములకు కొత్త ప్రభుత్వంలో హక్కు పత్రాలు సాధించే విధంగా సిపిఐ ప్రయత్నాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న , జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, కన్నే వెంకన్న, గుట్టయ్య, దైద నితిన్, కురాల వీరన్న, నక్క ఉమా, హేమలత, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షదయాకం

**బీసీ కులాల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి.**



**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి సీఎం అవుతారని బిజెపి అగ్రనేత కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడించడం హర్షదాయకమని బీసీ కులాల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. శుక్రవారం దోమలగూడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి తీసుకున్న నిర్ణయం తెలంగాణలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న పార్టీలన్నీ బిజెపిని చూసి నేర్చుకోవాలన్నారు. ఇప్పటికే విడుదల చేసిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో బీసీలకు సముచిత ప్రాధాన్యం కల్పించారని, బీసీ ముఖ్యమంత్రి ప్రకటన బీసీ సమాజానికి సరైన గౌరవాన్ని గుర్తింపును కల్పించినట్లు అయిందన్నారు. బీసీని ముఖ్యమంత్రి చేస్తానని స్పష్టం చేయడంతో తెలంగాణలో బీసీ సామాజిక వర్గానికి రాజకీయంగా సరైన ప్రాధాన్యత లభించడం సంతోషంగా ఉందని, జాతీయ బిజెపి పార్టీకి అమీషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ బీసీ ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నా

**తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి. వినోద్ కుమార్**



**సికింద్రాబాద్, విశాలభారతి:** బీసీ ముఖ్యమంత్రి నిర్ణయం శుక్రవారం సూర్యాపేట బిజెపి జన గర్జన సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నానని తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గత మూడు సంవత్సరాలుగా సదరన్ పొలిటికల్ అకాడమీ ఏర్పాటుచేసి తెలంగాణలో సామాజిక న్యాయం బీసీ ముఖ్యమంత్రి సాధన కోసం కృషి చేస్తున్నామని గత మూడు నెలలుగా తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి ఏర్పాటు చేసి ఉమ్మడి తెలంగాణ జిల్లాలో బీసీ ముఖ్యమంత్రి సాధన కోసం అనేక సదస్సులు నిర్వహించామని మా పోరాటంలో భాగంగా తెలంగాణలో 52% జనాభా కలిగిన బీసీల నుండి ముఖ్యమంత్రి చేస్తామని బిజెపి ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీలను ముఖ్యమంత్రి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉచిత విద్య ఉచిత వైద్యము ఉచిత న్యాయము అందరికీ అందిస్తామని బిజెపి చేసిన ప్రకటనను కూడా స్వాగతిస్తున్నామని జనాభా దామాషా పద్ధతిలో అన్ని పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థులకు బి ఫారం లు ఇచ్చి సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.




# విజయ్ దేవరకొండ వాడకం...ఇది పెద్ద ప్లానే..

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కేవలం ఒక యాక్టర్ గా మాత్రమే కాకుండా యూత్ ఎక్కువగా రిసీవ్ చేసుకునే స్టార్ గా కూడా మంచి క్రేజ్ అందుకున్నాడు. ఈ రోజుల్లో ఎవరైనా సరే సినిమా చేయడం దాన్ని ప్రమోట్ చేయడం రెగ్యులర్ ఫార్ములా తోనే కొనసాగుతోంది. కానీ విజయ్ దేవరకొండకు మిగతా వాళ్లకు చాలా తేడా ఉంది. అందుకే అతనికి యూత్లో మంచి క్రేజీ ఉంది. Close Player స్టార్ హోదా పెరిగినా కూడా దేన్ని ఎలా వాడుకోవాలో అతనికి బాగా తెలుసు. వచ్చిన కొత్తలో సైడ్ క్యారెక్టర్స్ చేసినప్పుడు నేను పెద్దగా మీకు తెలియకపోవచ్చు అనే డైలాగ్ తోనే సగం క్రేజ్ సంపాదించుకున్నాడు. ఇక చిన్న సినిమాల తోనే మాస్ వాడకాన్ని కూడా గట్టిగా వాడుకున్నాడు. అర్జున్ రెడ్డి డైలాగ్ ఏ రేంజ్ లో క్లిక్కయ్యిందో స్పెషల్ గా చెప్పనవసరం లేదు. భాషతోనే కాకుండా తన టైమింగ్ తో కూడా ఫాన్ ఫాలోవర్స్ ను పెంచుకున్నాడు. ఇక పరభాషలోకి కూడా అతని అడుగులు పడ్డాయి. అక్కడ పెద్దగా సక్సెస్ రాకపోయినా అతని ప్రయాణం మాత్రం ఆగడం లేదు. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న ట్యాగ్ లలో ఐరనే వంచాలా ఏంటి? అనే ట్యాగ్ ఎంతగా ప్రభావం చూపిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ఈ ట్యాగ్ ఇతర ఫ్యాన్ హీరోలు కూడా పలు సీన్లతో డైలాగ్ ను మరింత వైరల్ చేశారు. ఇక విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియా ఖాతాలలో కూడా దీన్ని మరొక రేంజ్ కు తీసుకువెళుతూ ఏకంగా తన బ్రాండ్ టీ షర్ట్స్ పై కూడా డైలాగ్ ను లోగో గా మార్చేసాడు. ఒక విధంగా ఈ తరహా ట్రెండ్ అనేది సినిమాకు మేజర్ ప్లేస్ పాయింట్. ట్రోల్స్ పెద్దగా వచ్చినా కూడా సినిమా పేరు అయితే మారుమ్రోగిపోతోంది. దానికి తోడు ఫ్యామిలీ స్టార్ సినిమా పక్క ఫ్యామిలీ ఆడియన్స్ కు అయితే నచ్చుతుంది. కానీ మాస్ ఆడియన్స్ కి కూడా నచ్చితేనే బాక్స్ ఆఫీస్ వద్ద వసూలు బాగా పెరుగుతాయి. దానికి తోడు పోటీగా మరొక బిగ్ సినిమా గుంటూరు కారం ఉంది.

# సూర్య 43

జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు సుధా కొంగర 2020లో `సూరరై పొట్రు` లాంటి బ్లాక్ బస్టర్ ని తెరకెక్కించారు. సూర్య ఇందులో కథానాయకుడు. తెలుగులో ఆకాశం నీ హద్దురా టైటిల్ తో విడుదలై ఇక్కడా ఘనవిజయం సాధించింది. ఈ చిత్రం ఎయిర్ డెక్కన్ వ్యవస్థాపకుడు జి.ఆర్ గోపీనాథ్ పాక్షిక బయోపిక్. విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే గాక బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించింది. అవార్డులు రివార్డులు కొల్లగొట్టింది. సూర్యతో మరోసారి సుధా కొంగర పని చేస్తారని కొంతకాలంగా వార్తలు వస్తూనే ఉన్నా అధికారికంగా ధృవీకరణ లేదు. తాజా సమాచారం మేరకు ..సూర్య 43వ చిత్రానికి సుధా కొంగర దర్శకత్వం వహించనున్నారని సమాచారం. దీనికి తాత్కాలికంగా సూర్య 43 అని పేరు పెట్టారు. ప్రతిభావంతులైన నటులు దుల్కర్ సల్మాన్, నజ్రియా ఫహద్, విజయ్ వర్మ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ లో కీలక పాత్రలు పోషిస్తారు. నిరసనలతో అట్టుడికే ఒక ఉద్యమ రూపం లాంటి పోస్టర్ ని తాజాగా విడుదల చేసింది. ఇది జీవీ ప్రకాష్ కి మైలు రాయి చిత్రం. అతడికి 100వ సినిమా కావడం విశేషం. 2D ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. లిమిటెడ్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. టీమ్ మొత్తం సినిమా గురించి చాలా ఎగ్జైటింగ్ గా ఉందని సూర్య ట్వీట్ చేశారు. మేము మరోసారి ఎమో... కనిపిస్తోందని అన్నారు.






# 'తలకోన' పెద్ద విజయం సాధించాలి

**: రామ్ గోపాల్ వర్మ**

అక్షర క్రియేషన్ పతాకంపై శ్రీమతి స్వప్న శ్రీధర్ రెడ్డి సమర్పణలో, నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్ రెడ్డి (చేవెళ్ల) నిర్మాతగా , అప్సరా రాణి ప్రధాన పాత్రలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'తలకోన' నవంబర్ రెండో వారంలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా సంచలన దర్శకుడు రామ్ గోపాల్‌వర్మ, నటుడు శివాజీరాజా ప్రముఖ నిర్మాత రామారావు విచ్చేసి పాటలు, ట్రైలర్‌ను విడుదల చేశారు. రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ... నాకు అందమంటే మహా ఇష్టం. అడవి కూడా చాలా అందంగా ఉంటుంది. మరి అందమైన అడవిలో అందమైన అప్సర రాణి డాన్స్‌లు చేస్తూ.. ఫైట్స్ చేస్తుంటే చూడటానికి చాలా అద్భుతంగా ఉంది. ప్రొడక్షన్ వ్యాల్యూస్ కూడా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి యూనిట్ అందరికీ మంచి పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నా అన్నారు. శివాజీరాజా మాట్లాడుతూ... తలకోన అడవిలో నేను కూడా కొన్ని సినిమాల షూటింగ్‌ల్లో పాల్గొన్నాను. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా అంటే చాలా చాలా కష్టం ఉంటుంది. వాటన్నింటినీ అధిగమించి షూటింగ్ పూర్తి చేశారు అంటేనే యూనిట్ సంకల్పం అర్ధమౌతోంది. ఈ సినిమా చక్కటి విజయం సాధించాలి అన్నారు. అజయ్ ఘోష్ మాట్లాడుతూ... తలకోన అనే టైటిల్‌లోనే ఉంది ఇది అడవిలో జరిగే కథ అని. అడవిలో షూటింగ్ చేయడం అంటే మాటలు కాదు. చాలా ఇబ్బందులు ఉంటాయి. అన్నింటినీ అధిగమించి నిర్మాత అన్ కాంప్రమైజ్‌డ్‌గా నిర్మించారు. అప్సర రాణి మంచి ఫ్యూచర్ ఉన్న నటి. ఈ మధ్య కాలంలో ఇటువంటి ఆర్టిస్ట్‌లు అరుదుగా ఉంటున్నారు. అందరం చాలా కష్టపడ్డాం. తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత దేవర శ్రీధర్‌రెడ్డి (చేవెళ్ల) మాట్లాడుతూ... మా ఈ ఈవెంట్‌కు విచ్చేసి మాకు శుభాకాంక్షలు తెలిపిన రామ్‌గోపాల్ వర్మ గారికి, శివాజీ రాజా గారికి కృతజ్ఞతలు. దర్శకుడు ఈ కథను చెప్పగానే మంచి థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఈ సినిమా కోసం యూనిట్ మొత్తం చాలా రిస్క్ లొకేషన్స్‌లో కూడా పనిచేశారు. ఎక్కువగా ఫారెస్ట్‌లో షూటింగ్ చేయడం వల్ల మరింత ఇబ్బంది అయింది. అయినా యూనిట్ అంతా సహకరించారు. దర్శకుడు నగేష్ గారు తాను చెప్పిన దానికన్నా బాగా తీశారు. ఈ సినిమా నిర్మాణంలో నాకు అండగా నిలిచిన నా మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా. ఈ సినిమా ఖచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. నవంబర్ రెండో వారంలో విడుదలకు ప్లాన్ చేస్తున్నాం. ఇక మీదట కూడా నిర్మాతగా ఇండస్ట్రీలో కొనసాగుతా అన్నారు. దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడుతూ... నిర్మాత శ్రీధర్‌రెడ్డి గారు చెప్పినట్లు ఈ చిత్రం కోసం చాలా రిస్క్ చేశాం. యూనిట్ అందరూ గొప్పగా సహకారాన్ని అందించారు. ఇందుకు వారికి కృతజ్ఞతలు. శ్రీధర్‌రెడ్డిగారు కూడా మాకు ఏది కావాలంటే అది సమయానికి అరేంజ్ చేయడం ద్వారా తాను ఒక ప్యాషనేట్ ప్రొడ్యూసర్ అనిపించుకున్నారు. క్రైమ్ థ్రిల్లర్‌తో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్‌లో చిత్రీకరించాం. ప్రకృతిలో ఏమేమి జరుగుతాయో తెలిపే ప్రయత్నం కూడా చేసాము. హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ అయినా పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు కావాల్సిన అన్ని అంశాలూ ఉన్నాయి. ప్రేక్షకుల్ని తప్పకుండా ఆకట్టుకుంటుంది. దయచేసి అందరూ థియేటర్స్‌లో ఈ సినిమా చూసి మమ్మల్ని ప్రోత్సహించండి అన్నారు. హీరోయిన్ అప్సర రాణి మాట్లాడుతూ... మమ్మల్ని ఆశీర్వదించటానికి వచ్చిన వర్మ గారికి థ్యాంక్స్. అందరూ చెప్పినట్లు అడవిలో చాలా ఇబ్బందులు పడ్డాము. దర్శకుడు, నిర్మాత యూనిట్ అందర్నీ తమ స్వంత కుటుంబ సభ్యుల్లాగా చూసుకున్నారు. కెరీర్ ప్రారంభంలోనే నాకు ఇలాంటి యాక్షన్, అడ్వెంచర్, నటనకు స్కోప్ ఉన్న క్యారెక్టర్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇతర నటీనటులు, టెక్నీషియన్స్ చాలా కోపరేటివ్‌గా ఉన్నారు. మంచి కథ, కథనాలతో వస్తున్న ఈ చిత్రం కూడా మంచి విజయంతో పాటు మంచి పేరును కూడా ఇస్తుందని ఆశిస్తున్నా అన్నారు.




# నయన్ తర్వాత మళ్లీ త్రిషకే ?



దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయికగా నయనతార పేరు వినిపిస్తోంది. అయితే ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయిలో పారితోషికం అందుకుంటున్న మరో దక్షిణాది నాయిక ఉందనేది మీకు తెలుసా? Close Player ఈ ప్రశ్నకు సమాధానం ఇప్పుడు స్పష్టంగా ఉంది. నయనతార 'జవాన్' లాంటి పాన్ ఇండియా హిట్ చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విజయంతో సంబంధం లేకుండానే ఒక్కో సినిమాకి సుమారు 10కోట్ల రేంజులో పారితోషికం అందుకుంటున్న కథానాయికగా వెలిగిపోతోంది. ఇప్పుడు కమల్ హాసన్ కథానాయకుడిగా మణిరత్నం తెరకెక్కించనున్న భారీ చిత్రంలో నటించేందుకు నయనతారకు 12 కోట్లు ఆఫర్ చేసారని సమాచారం. నిజానికి ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటించాల్సి ఉన్నా కానీ, ఇప్పుడు మేకర్స్ చూపు నయన్ పై పడిందట. ఆసక్తికరంగా ఈ చిత్రంలో నయనతార నటించినా లేదా త్రిష నటించినా కానీ 12 కోట్ల పారితోషికాన్ని ఫిక్స్ డ్ గా ఉంచారని సమాచారం. ఒకవేళ నయన్ నటించకపోయినా త్రిషకు 12 కోట్లు అందజేస్తారు. నిజంగా ఇది సర్ ప్రైజ్ థింగ్. నయనతారకు ధీటుగా సత్తా ఉన్న కథానాయికగా త్రిషకు గుర్తింపు ఉంది. సౌత్ లో అద్భుతమైన అభినయంతో హృదయాల్ని కొల్లగొట్టిన నటిగా త్రిషకు యూత్ లో భారీ ఫాలోయింగ్ ఉంది. కానీ ఇప్పుడు జవాన్ తర్వాత నయనతారకు పాన్ ఇండియాలో క్రేజ్ పెరిగింది. ఆ రకంగా చూస్తే నయన్ కి 12 కోట్లు అంతకుమించి పారితోషికం ఇచ్చినా అది చెల్లుబాటు అవుతుంది. అయితే త్రిష ఇప్పటివరకూ దక్షిణాదిన సూపర్ స్టార్. కానీ ఉత్తరాది ఆడియెన్ లో అంతగా పరిచయం లేదు. అప్పట్లో హిందీ చిత్రాల్లో ప్రయత్నించినా కానీ తన ప్లాన్ ఫలించలేదు. కారణం ఏదైనా కానీ ఇప్పుడు నయనతారను KH 234 లో నటింపజేసేందుకు మణిరత్నం యోచిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. KH 234 త్వరలో ప్రారంభం కానుంది. కమల్ హాసన్ తో అవకాశం దక్కించుకుంటే నయన్ కి ఇదే తొలి ఆఫర్ అవుతుంది. ఆసక్తికరంగా నయనతార తర్వాత అంత పెద్ద మొత్తంలో పారితోషికం అందుకునే అవకాశం దక్కించుకున్న నటిగా ఇప్పుడు త్రిష పేరు కూడా ట్రెండింగ్ లోకి వచ్చింది. నయనతార ఇమేజ్ తో పోల్చి చూస్తే, త్రిష రేంజ్ ఏమాత్రం తక్కువ కాదు. టాలీవుడ్ కోలీవుడ్ లో అగ్ర కథానాయికగా ఏలిన మేటి నటి. అందుకే ఇప్పుడు త్రిష గురించి మరోసారి ఆసక్తికర చర్చ సాగుతోంది.

# బ్యాక్ లెస్‌తో మహిరా మెస్మరైజ్



బాలీవుడ్ నటి మహిరాశర్మ గ్లామర్ తో సెగలు పుట్టిస్తోంది. సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేస్తూ కుర్రాళ్లకు గిలిగింతలు పెడుతోంది. నటిగా రాణించకపోయినా తన గ్లామర్ షోతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇటీవల అమ్మడు షేర్ చేసిన ఫోటోలకు కుర్రాళ్లు ఫిదా అవుతున్నారు. బ్యాక్ లెస్ ఫోటోలతో కన్నుల విందు చేస్తోంది. బ్లాక్ మ్యాక్సీ జంప్ సూట్ లో ఓపెన్ బ్యాక్ డిజైన్ తో కనిపించింది. అందమైన అడవిలో "ఊయాలపై వయ్యారంగ ఊగుతూ తన అందాలు ప్రదర్శించింది". తన మెడపై ఉన్న పచ్చబొట్టు చూపిస్తూ రెచ్చగోడుతోంది. జమ్మూకశ్మీర్ లో 1997 నవంబర్ 25న జన్మించింది మహిరాశర్మ. రుదువా రిట్నర్స్, బజావో, కడ్ హన్ కడేనా సినిమాల్లో నటించింది. అమ్మడు ఎక్కువగా సీరియల్స్ తో పాటు టిక్ టాక్ తో ఫుల్ ఫేమస్ అయ్యింది. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది మహిరాశర్మ. అన లేటెస్ట్ ఫోటోలను ఎప్పటికప్పుడు షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను ఖుషి చేస్తోంది. ఇన్ స్ట్రాలో ఈ ముద్దుగుమ్మకు 7.8 మిలియన్స్ ఫాలోవర్స్ ఉన్నారు.



# పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన అంతరాత్మ

లాండ్ మార్క్ మూవీస్, హైదరాబాద్ టాకీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "అంతరాత్మ". ఈ చిత్రం నేడు పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లో సినీ ప్రముఖుల సమక్షంలో జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టిస్ట్ ఆలీ , MLA కాటసాని రామభూపాల్ రెడ్డి , ACP బాలకృష్ణ రెడ్డి , IAS Officer మురళీమోహన్, వినయ్, ఏలూరు దుర్గా రెడ్డి, భవాని రెడ్డి ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి క్లాప్ కొట్టగా. ACP బాలకృష్ణ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఆలీ స్క్రిప్ట్ అందించారు. ఈ సందర్భంగా M. నాగ రాజశేఖర్ మాట్లాడుతూ నలుగురు అమ్మాయిల మధ్య సాగే సస్పెన్స్ థ్రిల్లర్ ఇది. నెక్స్ట్ వీక్ షూటింగ్ స్టార్ట్ చేసి సింగిల్ షెడ్యూల్ లో షూటింగ్ కంప్లీట్ చెయ్యాలని ప్లాన్ చేశాం. ఇందులో ప్రధాన పాత్రలుగా ఎలీనా, లాస్య స్మైలీ, తన్వి, శశిరేఖ, జయక్రిష్, సమీర్, అర్జున్, మల్లిక్ బాబు ప్రధాన పాత్రలు చేస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.